## శివకుమార్‌కు జ్యోతిరావు పూలే అవార్డు



మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డు అందుకుంటున్న రామోజు శివకుమార్

**హైదర్‌నగర్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** భారతీయ దళిత సాహిత్య అకాడమీ, న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డును తెలంగాణ నుంచి రామోజు శివకుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన శివకుమార్.. ఈ అవార్డును అందజేసిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ వ్యవస్థాపకుడు సుమనాక్షర్, సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శివకుమార్ ఓ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి సమాజానికి తన వంతు సేవలందించాలనే ఉద్దేశ్యంతో 20 ఏళ్లుగా కృషి చేస్తున్నారని పలువురు కొనియాడారు.

## భగవద్గీత పుస్తకాలు పంపిణీ



గీతా జయంతిని పురస్కరించుకొని బుధవారం మూసాపేట్‌లోని పంచశీల పాఠశాలలో విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు

- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి)

## విద్యుత్ తీగల సమస్య పరిష్కారానికి కృషి



ఎస్పీనగర్‌లో విద్యుత్ తీగలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

**ఫతేనగర్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** భరత్‌నగర్ కాలనీ, ఎస్పీనగర్‌లో వేలాడుతున్న విద్యుత్ తీగలకు వెంటనే మరమ్మతులు చేయించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. వేలాడుతున్న విద్యుత్ తీగలపై స్థానికులు చేసిన ఫిర్యాదుతో కార్పొరేటర్ బుధవారం ఏఈ భీమయ్యతో కలిసి ఈ రెండు ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్పీనగర్ అధ్యక్షురాలు జ్యోతిగౌడ్, రాములు గుప్తా, సంతోష్‌గుప్తా, అంజయ్య, సాగర్, కన్నయ్య పాల్గొన్నారు.

## చౌడేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బాగ్ అమీర్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో చౌడేశ్వరీ మాత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొన్నారు.

- హైదర్‌నగర్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి)

## బాధితులకు సత్వర న్యాయం అందించాలి

- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

**హైదరాబాద్ సిటీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** క్రిమినల్ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశించారు. శంషాబాద్ డీసీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన క్రైం సమీక్ష సమావేశంలో పాల్గొన్న సీపీ ఈ సందర్భంగా అధికారులకు పలు సూచలను జారీ చేశారు. కేసుల తీవ్రతను బట్టి హత్య, హత్యాచారం, పోక్సో, దోపిడీ, స్నాచింగ్, మోసం, పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా విజయ్‌కుమార్

**చందానగర్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కారిదర్శిగా చందానగర్‌కు చెందిన కొండా విజయ్ కమార్ నియమితులయ్యారు. ఎల్‌బీ స్టేడియంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాల్లో మాజీ పార్లమెంటు సభ్యుడు జితేందర్ రెడ్డి ప్యానల్‌లో భాగంగా సంయుక్త కార్యదర్శిగా పోటీ చేసి విజయం సాధించిన కొండా విజయ్‌కుమార్‌కు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియామక పత్రం అందజేశారు. కొండా విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పలువురు అసోసియేషన్ సభ్యులు క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు కొండా విజయ్ కుమార్‌కు అభినందనలు తెలిపారు.



బతుకమ్మ రోడ్డులోని కొత్త బ్రిడ్జిపై రోడ్డుకు ఇరువైపులా పార్కు చేసిన వాహనాలు



బతుకమ్మ రోడ్డులో నాలా ఫెన్సింగ్‌కు పక్కనే పార్కు చేసిన వాహనాలు

# బతుకమ్మ రోడ్డులో.. భద్రం

- రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్, చెత్తా చెదారం
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, పాదాచారులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

**ఫతేనగర్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** ఫతేనగర్ డివిజన్ బతుకమ్మ రోడ్డు, కొత్తగా వేసిన బ్రిడ్జి అక్రమ పార్కింగ్‌లు, చెత్తా చెదారం వేయడానికి అడ్డాగా మారింది. ఓల్డు ఎయిర్ పోర్టు రోడ్డు మొదలుకొని బతుకమ్మ రోడ్డు బ్రిడ్జి చివరి వరకు రోడ్డుకు రెండు వైపులా వాహనాలను పార్కు చేయడంతో వాహనదారులకు, పాదాచారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది.

ఓల్డు ఎయిర్‌పోర్టు రోడ్డులో భారీ యంత్రాలను రోడ్డుకు ఇరువైపులా పెట్టడంతో ఎప్పుడు ఎవరికి రోడ్డు ప్రమాదం సంభవిస్తుందోనని వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. బతుకమ్మ రోడ్డులో నాలాకు పక్కనే వాహనాలను పార్కు చేసి ఉంచడం, వాహనాలకు సమీపంలోనే చెత్తాచెదారం వేయడం, వాహనాల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో స్థానికులు నిరంతరం మూత్ర విసర్జన చేస్తుండడంతో ఈ రోడ్డు నుంచి ఫతేనగర్, బాలానగర్, ఓల్డుఎయిర్ పోర్టు రోడ్డుకు వెళ్లే పాదాచారులు ముక్కులు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డులో ఫుట్‌పాత్‌పై పాడుబడిన గృహోపకరణాలు, చెత్తాచెదారం వేస్తుండడంతో పాదాచారులు నడిచే అవకాశం లేదు. దీనికితోడు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్‌ల కారణంగా రోడ్డుపై నడుస్తున్న కొందరు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. అక్రమ పార్కింగ్‌ల విషయంపై గతంలో స్థానికులు కొందరు ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి పాత ఎయిర్ పోర్టు రోడ్డు బతుకమ్మ రోడ్డులోని కొత్త బ్రిడ్జిపై అక్రమ పార్కింగ్‌లు లేకుండా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.







బతుకమ్మ రోడ్డులో ఫుట్‌పాత్‌పై స్థానికులు వదిలి వెళ్లిన సోఫాలు, గృహోపకరణాలు, నాలా పక్కనే పేరుకుపోయిన చెత్తాచెదారం

## తెలంగాణ తల్లిని అవమానపర్చడం సరికాదు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు



కేపీహెచ్‌బీలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** తెలంగాణ ఉద్యమంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లిని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అవమాన పర్చడం ఎంత వరకు సబబు అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. ఈ మేరకు కేపీహెచ్‌బీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి రూపు రేఖలు మార్చారని ధ్వజమెత్తారు. అమ్మకు తలపై కిరీటం, చేతిలో బతుకమ్మను తొలగించి తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం బాధాకరంగా ఉందన్నారు. 2007లో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లికే కాంగ్రెస్ నాయకులు ఉద్యమ సమయంలో జై కొట్టారు. కేసీఆర్ ఉద్యమం వల్లనే ప్రత్యేక తెలంగాణ వచ్చిందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీషబాబురావు, మాల్కజిగిరి పార్లమెంట్ నాయకులు లక్ష్మారెడ్డి, ప్రభాకర్ గౌడ్, జనగాం సురేష్‌రెడ్డి, రాజేష్ రాయ్, పాతూరి గోపీ, జన్ను సాయిశ్రీనివాస్, భాస్కర్, కట్టా నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

### అల్లాపూర్ వార్డు కార్యాలయ ప్రాంగణంలో..

- **అల్లాపూర్:** అల్లాపూర్ వార్డు కార్యాలయ ప్రాంగణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బుధవారం కార్పొరేటర్ సబీహా బేగం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహం చూడగానే దణ్ణం పెట్టుకునేలా అనిపించాలి కానీ.. ఇలా ఒక పేద మహిళగా చూపించడం బాధాకరమన్నారు. కేవలం తెలంగాణకే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని, అలాంటిది కొత్త విగ్రహంలో బతుకమ్మ లేమి, విగ్రహ మకుటం తొలగించడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎండీ గౌసుద్దీన్, వీరారెడ్డి, పార్వతి, కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

### ఫతేనగర్ బ్రిడ్జి వద్ద..

- **ఫతేనగర్:** ఇచ్చిన ఆరుగ్యారెంటీలను పక్కన పెట్టి సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ఆరోపించారు. డివిజన్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి కార్పొరేటర్ బుధవారం ఫతేనగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంచి భిక్షపతి, కూతాడి రాములు, సుదర్శన్‌రెడ్డి, తూము జగదీష్, నగేష్, అఫ్జల్, కన్నయ్య పాల్గొన్నారు.

### 'కాంగ్రెస్ తల్లి వద్దు.. తెలంగాణ తల్లి ముద్దు'..

- **బాలానగర్:** తెలంగాణ తల్లి విగ్రహం రూపు రేఖలు మార్చిన సీఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని బాలానగర్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి వ్యక్తం చేశారు. బాలానగర్ శోభనా బస్టాపు వద్ద ఉన్న తెలంగాణ విగ్రహానికి ఆయన బీఆర్ఎస్ నాయకులు, మహిళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ తల్లి వద్దురా... తెలంగాణ తల్లి ముద్దురా అంటూ నినాదాలు చేశారు.

## కొడంగల్‌లో పశువైద్య కళాశాల ఏర్పాటు

**రాజేంద్రనగర్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** కొడంగల్ పరిధిలో పశువైద్య కళాశాల భవనాల నిర్మాణానికి పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం అధికారులు రోడ్లు, భవనాల శాఖ అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. బుధవారం బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలోని పశువైద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో ఈ ఒప్పందం జరిగింది. కళాశాల ముఖ్య భవనం, పశువైద్యశాల, బాలికలు, బాలుర వసతి గృహం తదితర భవనాలు నిర్మించనున్నారు. సుమారు 38ఎకరాల విస్తీర్ణంలో రూ. 171కోట్ల అంచనాతో వ్యవసాయ కళాశాల భవనాలు నిర్మిస్తామని పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వర్సిటీ ఉపకులపతి సబ్యసాచి ఘోష్ తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శరత్‌చంద్ర, ఎస్టేట్ ఆఫీసర్ ప్రొఫెసర్ చిన్ని ప్రీతమ్, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ బి.రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ వసంత నాయకులు పాల్గొన్నారు.



పశువైద్య కళాశాల భవనాల నిర్మాణానికి ఒప్పందం చేసుకుంటున్న పశువైద్య విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వీసీ సబ్యసాచి ఘోష్, రోడ్లు భవనాల శాఖ అధికారులు

# సమగ్ర కుటుంబ సర్వేకు లెక్కలు తేలడం లేదు!



కూకట్‌పల్లి సర్కిల్ ప్రజల సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్ చేస్తున్న ఆపరేటర్లు

**సమగ్ర కుటుంబ సర్వేలో లెక్కలు అర్థం కాక జీహెచ్ఎంసీ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్లకు సంబంధించి సర్వే చేయాల్సిన ఇళ్ల సంఖ్యను బల్దియా కార్యాలయానికి పంపడంతో నవంబరు 30వ తేదీ నాటికి సర్వే పూర్తి చేశారు. సర్కిళ్లకు ఇచ్చిన టార్గెట్‌కు వాస్తవ కోణంలో జరిగిన సమగ్ర కుటుంబ సర్వే గణాంకాలకు ఏ మాత్రం పొంతన లేకుండా ఉంది.**

- ఇళ్ల డేటా ఇచ్చిందెవరు?
- టార్గెట్‌పై సతమతమవుతున్న జంట సర్కిళ్ల అధికారులు

**కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి సర్కిల్‌లో 1,30,697 ఇళ్లు ఉండగా.. 92,976, మూసాపేట్ సర్కిల్‌లో 1,10,00లకు గాను 89,563 ఇళ్లను మాత్రమే సర్వే చేసినట్టు తెలిసింది. మరి క్షేత్రస్థాయిలో జరగాల్సిన సమగ్ర కుటుంబ సర్వే జరిగిందా? ఎందుకు లెక్కల్లో తేడా వచ్చిందన్నది మాత్రం సర్కిల్ బాస్‌లకు కూడా అర్థం కావడం లేదు. జాబితా ఇచ్చింది ఎవరు? బల్దియా ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన ఇళ్ల సంఖ్య కరెక్టేనా? అన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. ఏ సమయంలో చేసిన జాబితాను ఎక్కడికి పంపారనేది కూడా ప్రస్తుతం జంట సర్కిళ్ల పరిధిలో సమాచారం లేదు. ఏ డిపార్ట్‌మెంట్ చేసిన సర్వే అనేది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా నడుస్తోంది.ముఖ్యంగా తెలంగాణలోని 33 జిల్లాల ప్రజలు సొంత ఊరితో పాటు ఇక్కడ సొంత ఇల్లు లేదా అద్దెకు ఉంటున్నారు. వీరు చాలా వరకు గ్రామాల్లోనే డేటా ఇచ్చి ఉంటారని ప్రాథమిక విచారణలో తేలినా ఇదే కచ్చితమని చెప్పలేని దుస్థితిలో అధికార యంత్రాంగం ఉండడం గమనార్హం.

### వివరాలు చెప్పం

గేటెడ్ కమ్యూనిటీల్లో వివరాలు చెప్పం అని తెగేసి చెప్పిన ఉదంతాలు ఎన్నో ఉన్నా ఆ వివరాలు ప్రజాపాలన దరఖాస్తుల లెక్కలోకి రాలేదు. ఇక ఏపీ ప్రాంతానికి చెందిన మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా స్థిరాస్తులు అక్కడే ఉండడంతో వారు కూడా ఇక్కడ లెక్కలు చెప్పడానికి ఇష్టపడలేదు. దీంతో ప్రభుత్వం నుంచి ఎలాంటి పథకం అందుకోని చాలా మంది వివరాలు ఇవ్వకుండా ఏవో సాకులు చెప్పి తప్పించుకున్నారని అధికారులకు తెలుసు. కానీ క్షేత్రస్థాయిలో దర్యాప్తునకు వెళ్లిన ఎన్యుమరేటర్లకు సరైన గైడెన్స్ లేకపోవడంతో ఏదో వారికి అప్పగించిన ప్రాంతాన్ని అలా తిరిగి రావడం తప్ప వివరాలు తేలేకపోయారు. సంపన్న వర్గాలు నివాసం ఉండే విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్స్‌లో అనుమతి లేకున్నా కొందరు బ్రతిమిలాడి మీరు ఇచ్చిన వివరాలు తీసుకుంటామని చెప్పినా 40 శాతం మించి డేటా సేకరించలేకపోయారు. ఇది ఇలా ఉండగా.. ప్రస్తుతం పూర్తయిన సర్వే ప్రకారం.. జంట సర్కిళ్ల పరిధిలో 90-95 శాతం పూర్తి చేశామని అధికారులు భావిస్తున్నారు.

### జంట సర్కిళ్ల పరిధిలో..

కూకట్‌పల్లిలో 20 వేలు, మూసాపేట్‌లో 30 వేల వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్టు సమాచారం. మూడు షిఫ్ట్‌లలో ఒక్కో సర్కిల్‌లో 100 మంది వరకు పని చేస్తున్నారు. ఉదయం 6గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా.. 8గంటల తర్వాతనే ఆపరేటర్లు వస్తున్నారు. దీనికి తోడు మొదటి రోజు నుంచి పనిచేస్తున్న ఆపరేటర్లు సగం మంది కూడా కొనసాగడం లేదు. జడ్సీ, డీసీలు పర్యవేక్షించడం ఎలా ఉన్నా జీహెచ్ఎంసీ నుంచి ఉద్యోగులకు పర్యవేక్షించే బాధ్యతలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఉదయం 10నుంచి సాయంత్రం 5 గంటలు దాటితే జీహెచ్ఎంసీ ఉద్యోగి ఒక్కరంటే ఒక్కరు కూడా కన్పించరు. ప్రజల నుంచి ఎంతో విలువైన సమాచారం సేకరించిన ప్రభుత్వం అధికారుల పర్యవేక్షణ లేకుండా ప్రైవేట్ వ్యక్తులకు వదిలేసి చేతులు దులుపుకోవడం ఎంత వరకు సబబు.



## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.19, వంకాయ రూ.23, బెండకాయ రూ.27, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.31, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.18, బీన్స్ రూ.38, క్యారెట్ రూ.45, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.26, చిక్కుడుకాయ రూ.35, గోరు చిక్కుడు రూ.33, బీట్‌రూట్ రూ.43, క్యాప్సికం రూ.45, ఆలుగడ్డ రూ.35, కీర రూ.19, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.35, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.49, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.23, గుమ్మడికాయ రూ.17, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.18-20, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.40, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.65, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.95. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

## నేడు సర్వసభ్య సమావేశం

**ఖైల్‌కాలనీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** బీహెచ్‌ఈఎల్ గుర్తింపు కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్టు యూనియన్ అధ్యక్షుడు ఎం.ఎ.రెహమాన్ తెలిపారు. టౌన్‌షిప్‌లోని కార్మిక సంఘ కార్యాలయంలో గురువారం వార్షిక సర్వసభ్య సమావేశం ఉంటుందని, కార్మికులు సభ్యులు పాల్గొనాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో పారిశుధ్య కార్మికుడి మృతి



సుధాకర్ (ఫైల్)

**కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో జీహెచ్‌ఎంసీ కార్మికుడు మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట సోమయ్యనగర్‌కు చెందిన ఈదురు సుధాకర్(32) మూసాపేట్ సర్కిల్‌లో కైత్లాపూర్‌లో పారిశుధ్య కార్మికుడు. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో బైక్ (టీఎస్08ఎఫ్‌జీ0112) పై విధుల కోసం వెళ్తుండగా.. ఐడీఎల్ ట్యాంక్ రంగధాముని చెరువు వద్ద వెనక నుంచి వచ్చిన కారు (టీఎస్16యూడీ3250) ఢీ కొట్టింది. స్థానికులు వెంటనే సమీపంలోని ఓ ప్రైవేట్ హాస్పత్రికి తరలించగా అప్పటికే మృతు చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతిడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కదిలే రైలు నుంచి పడి యువకుడు..



లింగమూర్తి

**అడ్డగుట్ట, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** కదులుతున్న రైలులో నుంచి పడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. కానిస్టేబుల్ శ్రీనివాస్, రైల్వేపోలీసుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా జగన్నాథపురానికి చెందిన లింగమూర్తి(26) ఈనెల 10న విశాఖపట్నం నుంచి ముంబయ్‌కు వెళ్లే రైల్‌లో ప్రయాణిస్తున్నాడు. 12:40 సమయంలో రైలు మౌలాలీ స్టేషన్ రెండో ప్లాట్‌ఫామ్‌కు చేరుకొంది. డోర్ వద్ద నిల్చున్న లింగమూర్తి రైల్ కుదుపునకు ప్లాట్‌ఫామ్, పట్టాలమధ్య పడిపోయాడు. తీవ్రగాయాలైన లింగమూర్తిని 108లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మోహన్‌బాబును అరెస్ట్ చేయాలి



గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న కూకట్‌పల్లి జర్నలిస్ట్‌లు

**కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** జర్నలిస్టులపై దాడిచేసిన సినీనటుడు మోహన్‌బాబును తక్షణమే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు అన్నారు. ఈనెల 10న జర్నలిస్టులపై మోహన్‌బాబు చేసిన దాడిని ఖండిస్తూ బుధవారం కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని గాంధీ విగ్రహం ప్లకార్డులతో నిరసన తెలిపారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించి, దాడులు చేయడంపై పోలీస్ యంత్రాంగం తక్షణమే ఆయన్ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కేపీహెచ్‌బీ ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వరరావుకు రాతపూర్వంగా ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎంఏ కరీం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్, క్రాంతికుమార్, మాణిక్యారెడ్డి, లక్ష్మణ్, శ్రీధర్ గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, సతీష్ నాయుడు, సముద్రాల కిరణ్, సామాల రాములు, శ్రావణ్ కుమార్, పవన్, మారుతి, ఆనందరావు, రెహ్మాన్, బలరాం తదితరులు ఉన్నారు.

## ఎస్‌ఆర్‌పీపై కర్రీ పాయింట్ యజమాని దాడి

- అపరిశుభ్రతకు రూ.5వేలు జరిమానా



కర్రీ పాయింట్ వద్ద వాగ్వాదం జరుగుతున్న సమయంలో ప్రజలు

**కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** డస్ట్‌బిన్‌లలో కాకుండా దుకాణం ముందు చెత్తాచెదారం పడేశారు ఏంటి అని ప్రశ్నించినందుకు జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్ శానిటరీ రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్‌పై కర్రీ పాయింట్ నిర్వాహకులు దాడి చేశారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-3 సమీపంలో శ్రీ సూర్య కర్రీ పాయింట్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బుధవారం పారిశుధ్య నిర్వహణలో భాగంగా అక్కడ పనిచేస్తున్న ఎస్‌ఎఫ్‌ఏలతో కలిసి ఆయా మార్గాలను పరిశీలిస్తున్నారు. అదే సమయంలో కర్రీ పాయింట్ ముందు చెత్తాచెదారం ఉండడం చూసిన ఎస్‌ఆర్‌పీ ఫొటోలు తీసుకుంటుండగా నిర్వాహకులు సాయి శ్రీనివాసరావు ఫోన్ లాక్కొని దాడి చేశాడు. ఫొటోలు తీయడానికి మీరు ఎవరు? డస్ట్‌బిన్‌లు పెట్టుకోవాలని సూచించిన పాపానికి దాడి చేశాడని కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు కర్రీ పాయింట్‌కు ట్రేడ్ లైసెన్స్ కూడా లేకపోవడం, ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం, చెత్తాచెదారం బయటపడేసి అపరిశుభ్రతకు దారితీసినందుకు రూ.5వేల జరిమానా విధించడంతో పోలీసుల సమక్షంలో జీహెచ్‌ఎంసీకి చెల్లించాడు. కర్రీ పాయింట్ నిర్వాహకులు తప్పు జరిగిందని పోలీసుల ముందు ఒప్పుకోవడంతో కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.

## తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా విజయ్‌కుమార్



కొండా విజయ్ కుమార్‌కు నియామక పత్రం అందజేస్తున్న అధికారులు

**చందానగర్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కారిదర్శిగా చందానగర్‌కు చెందిన కొండా విజయ్ కమార్ నియమితులయ్యారు. ఎల్‌బీ స్టేడియంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాల్లో మాజీ పార్లమెంటు సభ్యుడు జితేందర్ రెడ్డి ప్యానల్‌లో భాగంగా సంయుక్త కార్యదర్శిగా పోటీ చేసి విజయం సాధించిన కొండా విజయ్‌కుమార్‌కు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండా విజయ్‌కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ సభ్యులతో పాటు క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు కొండా విజయ్ కుమార్‌కు అభినందనలు తెలిపారు.

## బ్యాడ్మింటన్ విజేతలు ఉత్తమ్, అవని



పతకాలతో క్రీడాకారులు

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** గాడియం జాతీయ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఓపెన్ చాంపియన్‌షిప్‌లో అండర్-15 బాలుర విభాగంలో ఉత్తమ్, బాలికల కేటగిరీలో అవని విజేతలుగా నిలిచారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 750 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ టోర్నీ బుధవారంతో ముగిసింది. శేరిలింగంపల్లిలోని గాడియం స్కూల్‌లో జరిగిన ఈ పోటీల్లో బాలుర సింగిల్స్ ఫైనల్లో ఉత్తమ్ తన్మయ్ 21-19, 21-17తో తనీష్ రెడ్డిపై, బాలికల సింగిల్స్ ఫైనల్లో అవని విక్రమ్ 21-11, 21-17తో మాన్య అగర్వాల్‌పై గెలిచి ట్రోఫీలు కైవసం చేసుకున్నారు. ప్రముఖ షట్లర్ ప్రియాన్షు రజావత్, గాడియం విద్యాసంస్థల డైరెక్టర్ కీర్తిరెడ్డి విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో పారిశుధ్య కార్మికుడి మృతి



సుధాకర్ (ఫైల్)

**కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో జీహెచ్ఎంసీ కార్మికుడు మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట సోమయ్యనగర్‌కు చెందిన ఈదురు సుధాకర్(32) మూసాపేట్ సర్కిల్‌లో కైత్లాపూర్‌లో పారిశుధ్య కార్మికుడు. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో బైక్ (టీఎస్08ఎఫ్‌జీ0112) పై విధుల కోసం వెళ్తుండగా.. ఐడీఎల్ ట్యాంక్ రంగధాముని చెరువు వద్ద వెనక నుంచి వచ్చిన కారు (టీఎస్16యూడీ3250) ఢీ కొట్టింది. స్థానికులు వెంటనే సమీపంలోని ఓ ప్రైవేట్ హాస్పత్రికి తరలించగా అప్పటికే మృతు చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కదిలే రైలు నుంచి పడి యువకుడు..



లింగమూర్తి

**అడ్డగుట్ట, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** కదులుతున్న రైలులో నుంచి పడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. కానిస్టేబుల్ శ్రీనివాస్, రైల్వేపోలీసుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా జగన్నాథపురానికి చెందిన లింగమూర్తి(26) ఈనెల 10న విశాఖపట్నం నుంచి ముంబయ్‌కు వెళ్లే రైల్‌లో ప్రయాణిస్తున్నాడు. 12:40 సమయంలో రైలు మౌలాలీ స్టేషన్ రెండో ప్లాట్‌ఫామ్‌కు చేరుకొంది. డోర్ వద్ద నిల్చున్న లింగమూర్తి రైల్ కుదుపునకు ప్లాట్‌ఫామ్, పట్టాలమధ్య పడిపోయాడు. తీవ్రగాయాలైన లింగమూర్తిని 108లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మోహన్‌బాబును అరెస్ట్ చేయాలి



గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న కూకట్‌పల్లి జర్నలిస్టులు

**కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** జర్నలిస్టులపై దాడిచేసిన సినీనటుడు మోహన్‌బాబును తక్షణమే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు అన్నారు. ఈనెల 10న జర్నలిస్టులపై మోహన్‌బాబు చేసిన దాడిని ఖండిస్తూ బుధవారం కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని గాంధీ విగ్రహం ప్లకార్డులతో నిరసన తెలిపారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించి, దాడులు చేయడంపై పోలీస్ యంత్రాంగం తక్షణమే ఆయన్ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కేపీహెచ్‌బీ ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వరరావుకు రాతపూర్వంగా ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎంఏ కరీం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్, క్రాంతికుమార్, మాణిక్యారెడ్డి, లక్ష్మణ్, శ్రీధర్ గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, సతీష్ నాయుడు, సముద్రాల కిరణ్, సామాల రాములు, శ్రావణ్ కుమార్, పవన్, మారుతి, ఆనందరావు, రెహ్మాన్, బలరాం తదితరులు ఉన్నారు.

## ఎస్ఆర్‌పీపై కర్రీ పాయింట్ యజమాని దాడి

- అపరిశుభ్రతకు రూ.5వేలు జరిమానా



కర్రీ పాయింట్ వద్ద వాగ్వాదం జరుగుతున్న సమయంలో ప్రజలు

**కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** డస్ట్‌బిన్‌లలో కాకుండా దుకాణం ముందు చెత్తాచెదారం పడేశారు ఏంటి అని ప్రశ్నించినందుకు జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ శానిటరీ రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్‌పై కర్రీ పాయింట్ నిర్వాహకులు దాడి చేశారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-3 సమీపంలో శ్రీ సూర్య కర్రీ పాయింట్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బుధవారం పారిశుధ్య నిర్వహణలో భాగంగా అక్కడ పనిచేస్తున్న ఎస్ఎఫ్ఏలతో కలిసి ఆయా మార్గాలను పరిశీలిస్తున్నారు. అదే సమయంలో కర్రీ పాయింట్ ముందు చెత్తాచెదారం ఉండడం చూసిన ఎస్ఆర్‌పీ ఫొటోలు తీసుకుంటుండగా నిర్వాహకులు సాయి శ్రీనివాసరావు ఫోన్ లాక్కొని దాడి చేశాడు. ఫొటోలు తీయడానికి మీరు ఎవరు? డస్ట్‌బిన్‌లు పెట్టుకోవాలని సూచించిన పాపానికి దాడి చేశాడని కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు కర్రీ పాయింట్‌కు ట్రేడ్ లైసెన్స్ కూడా లేకపోవడం, ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం, చెత్తాచెదారం బయటపడేసి అపరిశుభ్రతకు దారితీసినందుకు రూ.5వేల జరిమానా విధించడంతో పోలీసుల సమక్షంలో జీహెచ్ఎంసీకి చెల్లించాడు. కర్రీ పాయింట్ నిర్వాహకులు తప్పు జరిగిందని పోలీసుల ముందు ఒప్పుకోవడంతో కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.



బతుకమ్మ రోడ్డులోని కొత్త బ్రిడ్జిపై రోడ్డుకు ఇరువైపులా పార్కుచేసిన వాహనాలు



బతుకమ్మ రోడ్డులో నాలా ఫెన్సింగ్‌కు పక్కనే పార్కు చేసిన వాహనాలు

# బతుకమ్మ రోడ్డులో.. భద్రం

- రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్, చెత్తా చెదారం
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, పాదాచారులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

**ఫతేనగర్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** ఫతేనగర్ డివిజన్ బతుకమ్మ రోడ్డు, కొత్తగా వేసిన బ్రిడ్జి అక్రమ పార్కింగ్‌లు, చెత్తా చెదారం వేయడానికి అడ్డాగా మారింది. ఓల్డు ఎయిర్ పోర్టు రోడ్డు మొదలుకొని బతుకమ్మ రోడ్డు బ్రిడ్జి చివరి వరకు రోడ్డుకు రెండు వైపులా వాహనాలను పార్కు చేయడంతో వాహనదారులకు, పాదాచారుల రాక పోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది.

ఓల్డు ఎయిర్ పోర్టు రోడ్డులో భారీ యంత్రాలను రోడ్డుకు ఇరువైపులా పెట్టడంతో ఎప్పుడు ఎవరికి రోడ్డు ప్రమాదం సంభవిస్తుందోనని వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. బతుకమ్మ రోడ్డులో నాలాకు పక్కనే వాహనాలను పార్కు చేసి ఉంచడం, వాహనాలకు సమీపంలోనే చెత్తాచెదారం వేయడం, వాహనాల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో స్థానికులు నిరంతరం మూత్ర విసర్జన చేస్తుండడంతో ఈ రోడ్డు నుంచి ఫతేనగర్, బాలానగర్, ఓల్డుఎయిర్ పోర్టు రోడ్డుకు వెళ్లే పాదాచారులు ముక్కులు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డులో ఫుట్‌పాత్‌పై పాడుబడిన గృహోపకరణాలు, చెత్తాచెదారం వేస్తుండడంతో పాదాచారులు నడిచే అవకాశం లేదు. దీనికితోడు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్‌ల కారణంగా రోడ్డుపై నడుస్తున్న కొందరు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. అక్రమ పార్కింగ్‌ల విషయంపై గతంలో స్థానికులు కొందరు ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి పాత ఎయిర్ పోర్టు రోడ్డు బతుకమ్మ రోడ్డులోని కొత్త బ్రిడ్జిపై అక్రమ పార్కింగ్‌లు లేకుండా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.







బతుకమ్మ రోడ్డులో ఫుట్‌పాత్‌పై స్థానికులు వదిలి వెళ్లిన సోఫాలు, గృహోపకరణాలు, నాలా పక్కనే పేరుకుపోయిన చెత్తా చెదారం

## బీహెచ్ఈఎల్‌లో మాక్ డ్రిల్

**ఖెల్‌కాలనీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** బీహెచ్ఈఎల్‌లో సీఐఎస్ఎఫ్- నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ఎఫ్), తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. విపత్తులు, అగ్నిప్రమాదాలు, ఉగ్రదాడులు, భూకంపాలు, భవనాలు కూలిపోవడం, వరదులు సంభవిస్తే తక్షణం చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన భద్రతపై మాక్ డ్రిల్ నిర్వహించి కార్మికులు, ఉద్యోగులతో పాటు సీఐఎస్ఎఫ్ జవాన్లకు అవగాహన కల్పించారు. పరిశ్రమ పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించిన మాక్ డ్రిల్‌లో కార్మికులు, అధికారులు పాల్గొన్నారు. ఆకస్మిక, రెస్క్యూ ఆపరేషన్, సురక్షిత తరలింపుపై ప్రదర్శించారు. అగ్ని ప్రమాదాలు, భూగంపాలు తదితర విపత్తుల సమయంలో సిబ్బంది, భవనాలు కూలిపోతే తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, అందించాల్సిన వైద్య చికిత్సను ప్రదర్శించారు. ప్రమాద స్థలంలో పనిచేస్తున్న సిబ్బందిని ప్రాణాలతో కాపాడడం, ఫైర్ స్ప్రింక్లర్‌ల వాడకం, హైడ్రన్ట్ మిషన్‌ల పనితనం తదితర పరికారాలను ఉపయోగిస్తూ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్‌లో ఉగ్రదాడి జరిగితే ప్రమాదాన్ని అరికట్టడంతో పాటు, ఇతర ప్రాంతంలో జరగకుండా రక్షణ చర్యలు చేపట్టడం, దాడికి పాల్పడిన ఉగ్రవాదిని పట్టుకోవడం వంటిని ప్రదర్శించారు. పెట్రో ఉత్పత్తులు వాడే సమయంలో అప్రమత్తంగా ఉండకపోతే జరిగే అనర్థాలను తెలుపుతూ ప్రదర్శనను నిర్వహించగా రామచంద్రాపురం పోలీసులు, అంబులెన్స్ సర్వీసస్, స్త్రీ సంక్షేమ కేంద్ర సిబ్బంది, కాంట్రాక్టు కార్మికులు మాక్ డ్రిల్‌లో పాల్గొన్నారు. భెల్ హెచ్‌పీఈపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెబి.రాజా, జనరల్ మేనేజర్లు శ్రీనివాస్‌రావు, ఎన్.విజయకుమార్, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ బీఎస్.భండారీ, అసిసెంట్ కమాండెంట్ దామోదర్ సింగ్, పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగులు, కార్మికులు మాక్ డ్రిల్‌లో పాల్గొన్నారు.



ప్రమాదాల్లో పాటించాల్సిన చర్యలను తెలుపుతున్న సిబ్బంది

## అబద్ధపు హామీలతో మోసం



తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**గచ్చిబౌలి, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవియాదవ్ ఆరోపించారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మసీదుబండలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవియాదవ్ మాట్లాడుతూ... ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలు, వాగ్దానాలు, ఆరు గ్యారెంటీలును ప్రభుత్వం నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.

మేధావులు, కవులు, కళాకారులు, ఉద్యమకారులతో చర్చించి రూపకల్పన చేసిన తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను పూర్తిగా మార్చి, కాంగ్రెస్ పార్టీ గుర్తుకు చిహ్నంగా హస్తంతో కూడిన నూతన విగ్రహాన్ని రూపొందించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువైద్య కళాశాల ఏర్పాటుకు ఒప్పందం

**రాజేంద్రనగర్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** కొడంగల్ పరిధిలో పశువైద్య కళాశాల భవనాల నిర్మాణానికి పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం అధికారులు రోడ్లు, భవనాల శాఖ అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. బుధవా రం బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలోని పశువైద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో ఈ ఒప్పందం జరిగింది. కళాశాల ముఖ్య భవనం, పశువైద్యశాల, బాలికలు, బా లుర వసతి గృహం తదితర భవనాలు నిర్మించనున్నారు. సుమారు 38ఎకరాల విస్తీర్ణంలో రూ. 171కోట్ల అంచనాతో వ్యవసాయ కళాశాల భవనాలు నిర్మిస్తామని పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వర్సిటీ ఉపకులపతి సబ్యసాచి ఘోష్ తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శరత్‌చంద్ర, ఎస్టేట్ ఆఫీసర్ ప్రొఫెసర్ చిన్ని ప్రీతమ్, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ బి.రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ వసంత నాయకులు పాల్గొన్నారు.



పశువైద్య కళాశాల భవనాల నిర్మాణానికి ఒప్పందం చేసుకుంటున్న పశువైద్య విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వీసీ సబ్యసాచి ఘోష్, రోడ్లు భవనాల శాఖ అధికారులు

## యూత్ కాంగ్రెస్ మియాపూర్ అధ్యక్షుడిగా నరేష్ నాయక్

**మియాపూర్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** యూత్ కాంగ్రెస్ మియాపూర్ అధ్యక్షుడు నరేష్ నాయక్, కొండాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు అక్షయ్ కుమార్‌ను మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ బుధవారం సన్మానించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ నూతనంగా నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్వామి నాయక్, సంతోష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ నాయకులను సన్మానిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

## శివకుమార్‌కు జ్యోతిరావు పూలే అవార్డు

**హైదర్‌నగర్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** భారతీయ దళిత సాహిత్య అకాడమీ, న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డును తెలంగాణ నుంచి రామో జు శివకుమార్ అందుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడిన శివకుమార్.. ఈ అవార్డును అందజేసిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ వ్యవస్థాపకుడు సుమనాక్షర్, సౌథ్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శివకుమార్ ఓ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి సమాజానికి తన వంతు సేవలందించాలనే ఉద్దేశ్యంతో 20 ఏళ్లుగా కృషి చేస్తున్నారని పలువురు కొనియాడారు.



## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.19, వంకాయ రూ.23, బెండకాయ రూ.27, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.31, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.18, బీన్స్ రూ.38, క్యారెట్ రూ.45, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.26, చిక్కుడు కాయ రూ.35, గోరు చిక్కుడు రూ.33, బీట్ రూట్ రూ.43, క్యాప్సికం రూ.45, ఆలుగడ్డ రూ.35, కీర రూ.19, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.35, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.49, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.23, గుమ్మడికాయ రూ.17, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.18-20, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.40, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.65, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.95. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

## నేడు సర్వసభ్య సమావేశం

**ఖెల్‌కాలనీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** బీహెచ్ఈఎల్ గుర్తింపు కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు యూనియన్ అధ్యక్షుడు ఎంఏ.రెహమాన్ తెలిపారు. టౌన్‌షిప్‌లోని కార్మిక సంఘ కార్యాలయంలో గురువారం వార్షిక సర్వసభ్య సమావేశం ఉంటుందని, కార్మికులు సభ్యులు పాల్గొనాలని కోరారు.

## బాధితులకు సత్వర న్యాయం అందించాలి

- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

**హైదరాబాద్ సిటీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి):** క్రిమినల్ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశించారు. శంషాబాద్ డీసీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన క్రైం సమీక్ష సమావేశంలో పాల్గొన్న సీపీ ఈ సందర్భంగా అధికారులకు పలు సూచలను జారీ చేశారు. కేసుల తీవ్రతను బట్టి హత్య, హత్యాచారం, పోక్సో, దోపిడీ, స్నాచింగ్, మోసం, పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.



మోహన్‌బాబుపై సీఐకి ఫిర్యాదు చేస్తున్న అయ్యప్ప భక్తులు, నాయకులు

## జర్నలిస్టులపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో అయ్యప్ప భక్తులు, నాయకులు సీఐ విజయ్‌వర్ధన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జంపల్లిలో మోహన్‌బాబు ఇంటి వద్ద కవరేజీకి వెళ్లిన పాత్రికేయులపై దాడి చేయడం ఏమిటని, అయ్యప్పమాలలో ఉన్నా చూడకుండా మోహన్‌బాబు, వారి అనుచరులు దాడి చేయడం తగదని వారన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్‌గౌడ్, సమ్మయ్య, చక్రధర్, రాధాకృష్ణమూర్తి, వంశీధర్, అనీల్, కరుణాకర్‌రెడ్డి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ

దుండిగల్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తూనే ఉంటానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలు కాలనీ ప్రజలు బుధవారం శంభీపూర్ లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఆయన కలిసి, తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేవిధంగా చూడాలని కోరారు. ఎమ్మెల్సీ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, వారి సమస్యలను వివరించి చెప్పారు.

## మురుగునీరు కట్టడికి చర్యలు తీసుకోవాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఐడీపీఎల్ నుంచి జగద్గిరిగుట్టకు వెళ్లే ఆస్‌బెస్టాస్ కమాన్ సమీపంలో నిత్యం మురుగు నీరు పొంగి రహదారిపై ప్రవహిస్తోంది. రద్దీగా ఉండే ఈ రహదారిపై వాహనాలు ప్రయాణిస్తున్నప్పుడు మురుగునీరు నడిచేవారిపై పడుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మురుగు నీరు కట్టడికి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, స్థానికులు అధికారులను కోరుతున్నారు.



రహదారిలో ప్రవహిస్తున్న మురుగు నీరు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జైశంకర్‌గౌడ్

## క్యాలెండర్ ఆవిష్కరణ

జీడిమెట్ల, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌కె పత్కర్ ఖాత్రి సమాజ కమిటీ 2025 క్యాలెండర్‌ను బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జైశంకర్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రశాంత్, గోరఖ్ మధు, అశోక్, పవార్ పాల్గొన్నారు.




శ్రీనివాస్‌రెడ్డికి మెమోంటో అందిస్తున్న ఐలయ్యగౌడ్

## ప్రపంచ బ్యాంకు విధానాలను అనుసరించడం వల్లే వెనుకబాటు

జీడిమెట్ల, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రపంచబ్యాంకు విధానాలను దేశం అనుసరించడం వల్లే ఇంకా వెనుకబడి ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్ అన్నారు. షాపూర్‌నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, స్వామి, ఉమామహేష్, ఏసురత్నం, రామస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



శ్రీనివాస్‌రెడ్డికి మెమోంటో అందిస్తున్న ఐలయ్యగౌడ్

## లైబ్రరీ ఏర్పాటు చేయాలి

జీడిమెట్ల, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలో లైబ్రరీ నిర్మించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య విన్నవించారు. గ్రంథాలయం ఏర్పాటుకు కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.జనార్ధన్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

# మురుగు మధ్యే జీవనం!

- దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- వృద్ధి చెందిన దోమలు - రోగాల బారిన ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

### సూరారంకాలనీ రాజీవ్ గృహకల్పలో ఇళ్ల మధ్య పారుతున్న డ్రైనేజీ నీరు

జీడిమెట్ల, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ సూరారంకాలనీ రాజీవ్‌గృహకల్పలో ప్రజలు దుర్భర జీవితం గడుపుతున్నారు. ఇళ్ల మధ్యలోనే నిత్యం పొంగి పొర్లుతున్న డ్రైనేజీ మురుగుతో సహజీవనం చేస్తున్నారు. ముక్కుపుటలు అదిరేలా దుర్వాసనల మధ్య నిత్యం నరకం చూస్తున్నారు. దోమల స్వైరవిహారంతో అనారోగ్యాల పాలవుతున్నారు. మురికినీటిలోనే నడకసాగిస్తున్నారు. నిత్యం సమస్యలతో సతమతమవుతున్నా నోరు మెదపడానికి లేదు. ఇక్కడ సమస్యలపై మాట్లాడితే స్థానిక ప్రజాప్రతినిధి అనుచరులు కళ్లెర్రచేస్తారు. ఇదెక్కడో మారుమూల గ్రామమనుకుంటే మనం తప్పులో కాలేసినట్టే. ఇది రాజీవ్‌గృహకల్పలో సాగుతున్న అరాచకం. సమస్యల మధ్య సతమవుతున్న పేదల బ్రతుకులు. వీరి సమస్యలు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్‌కు పట్టవు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా వీరి వంక కళ్లెత్తి చూడలేదంటే ఇక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. జీహెచ్ఎంసీ,



మురుగునీరు మధ్యలో విద్యుత్ మీటర్లు

వాటర్‌వర్క్స్ అధికారులు కుర్చీలకే పరిమితమవుతున్నారే తప్ప ప్రజల గోడు వినే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. గత కొన్ని నెలలుగా ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యపై ఆంధ్రజ్యోతి వారిని పలకరించింది.

గత ప్రభుత్వం హయాంలో హౌజింగ్ బోర్డు అధికారులు ఒక ప్రణాళికాబద్ధంగా నిర్మించిన గృహాల వద్ద ఖాళీగా ఉన్న స్థలాన్ని అదనపు గదుల పేరుతో ప్రజల నుంచి కోట్ల రూపాయాలు వసూలు గదులు నిర్మించారు. నిర్మాణాల మూలంగా కనీసం కదలాడానికి, మెదలడానికి స్థలం లేకుండా పోయింది. అన్ని బ్లాకుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. 103 బ్లాక్ వద్ద డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయింది. డ్రైనేజీ లైన్‌ను ఎత్తుగా నిర్మించడంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోతుంది. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని డ్రైనేజీ పైప్‌లైన్‌ను మార్చాలని స్థానిక ప్రజలుడిమాండ్ చేస్తున్నారు.



గతంలో అనాలోచితంగా నిర్మించిన డ్రైనేజీ లైన్



ఇళ్లమధ్యలోనే పారుతున్న డ్రైనేజీ నీరు

### డ్రైనేజీని బాగుచేయాలి



డ్రైనేజీ పైప్‌లైన్లు ఎత్తుగా నిర్మించడంతో మురికినీరంతా ఇళ్లమధ్యలోనే నిలిచిపోతోంది. డ్రైనేజీ పైప్‌లైన్‌లు పగిలిపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా మా గోడు వినేవారు లేరు. మురుగునీటి వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. దుర్వాసన భరించలేక బయటనే కూర్చుంటున్నాం. దయచేసి డ్రైనేజీని బాగు చేయించాలి.

\- జయరావు, స్థానికులు

### వాసనతో చచ్చిపోతున్నాం



కొన్ని నెలలుగా డ్రైనేజీ పొంగిపొర్లుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు. కనీసం జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులు మాగోడు పట్టించుకోవడం లేదు. చెత్తా చెదారాలు ఇళ్లమధ్యనే పేరుకుపోతున్నాయి. అధికారులు స్పందించాలి.

\- కళావతి, స్థానికురాలు

### డ్రైనేజీ లైన్‌ను మారుస్తాం

ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ వ్యవస్థపై వాటర్‌వర్క్స్ సూరారం కాలనీ మేనేజర్ మల్లేశ్వరరావును ఆంధ్రజ్యోతి ప్రశ్నించగా మా దృష్టికి ఈ సమస్య వచ్చింది. అస్తవ్యస్తంగా ఉన్న పైప్‌లైన్‌ను మారుస్తాం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించడానికి కృషిచేస్తాం.

\- మల్లేశ్వరరావు, మేనేజర్, వాటర్ వర్క్స్ సూరారంకాలనీ

# ఓపెన్ ప్లాట్లలో చెత్త.. తొలగించేదెవరు?

కుత్బుల్లాపూర్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలుకాలనీలు, బస్తీలలో పదుల సంఖ్యలో ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. ప్రధానంగా బాపునగర్, పద్మానగర్, జీడిమెట్ల, ప్రసూననగర్, వాజ్‌పాయినగర్, బ్యాంక్‌కాలనీల్లో ఇవి అధికంగా ఉన్నాయి. ప్లాట్లను కొనుగోలు చేసిన యజమానులు అలాగే వదిలేశారు. దీంతో వాటిలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. అదే విధంగా కాలనీకి చెందిన వారు చెత్తను స్వచ్ఛ ఆటోల్లో వేయకుండా ఓపెన్ ప్లాట్లలో వేస్తున్నారు. చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేస్తే జరిమానాలు విధించేందుకు ఆస్కారముంది. అయితే అధికారులు దీనిపై అవగాహన సదస్సులు నిర్వహించినా ప్రజల్లో మాత్రం చలనం లేదనడానికి ఇదో ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఈ చెత్త వల్ల దోమలు, పందులు ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి. సాయంత్రమైతే ఇక్కడ



బాపునగర్ రోడ్ నం.1లోని ప్లాట్‌లో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు

దోమలు సంచరిస్తుండటంతో అనారోగ్యాలకు గురవుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాలనీలలోని ఓపెన్ ప్లాట్లలో పెరిగిన పిచ్చి మొక్కలు, పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించే బాధ్యత ఎవరిదనే సందేహం నెలకొంది. పారిశుధ్యం విభాగం అధికారులు స్పందించి తొలగించాలా..? లేక కాలనీ సంక్షేమ సంఘాలు కల్పించుకుని తొలగించే కార్యక్రమాలను చేపట్టాలా..?. ఏది ఏమైనా మొక్కలు, చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలని పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా ఓపెన్ ప్లాట్లలోని మొక్కలను, చెత్తను తొలగిస్తాం. అదే సమయంలో స్థానికులు చెత్తను వేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.



పద్మానగర్ ఫేజ్-2లోని ఓ ఖాళీ ప్లాట్



తహసీల్దార్ రెహ్మాన్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పేట్‌బషీరాబాద్‌లోని సర్వే నంబరు 25/1లో అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి నర్సరీని ఏర్పాటు చేశారు. ఈ నర్సరీని తొలగించాలని యువజన కాంగ్రెస్ నాయకులు కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ రెహ్మాన్‌కు వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సర్వే నంబరులో దాదాపు 4 ఎకరాల పైచిలుకు తప్పుడు పత్రాలతో నర్సరీని గత 10 ఏళ్లగా నిర్వహిస్తున్నా, అధికారులు పట్టించుకోవడంలేదు. ఆ స్థలాన్ని కాపాడి, ప్రజావసరాల కోసం ఉపయోగించాలని పేర్కొన్నారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో యువజన కాంగ్రెస్ నాయకులు అరుణ్, మరి కొంత మంది ఉన్నారు.



చిత్తారమ్మ దేవి ఆలయం ముందు ప్రమాదకరంగా మళ్లుతున్న వాహనదారులు

## మూలమలుపు వద్ద బారికేడ్లను ఏర్పాటుచేయాలి

గాజులరామారం, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): గాజులరామారం చిత్తారమ్మదేవి ఆలయం మూల మలుపు వద్ద వాహనదారులు వేగంగా యూ టర్న్ తీసుకుంటూ, ఎదురుగా వచ్చే వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ముఖ్యంగా ఆదివారం ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వాహనదారులు తమ ఇష్టం వచ్చినట్లు మూలమలుపు వద్ద వెళుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై ట్రాఫిక్ పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు

## తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన ప్రభుత్వం

నిజాంపేట్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి చేసిన అపచారానికి నిరసనగా బుధవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్‌గృహకల్పలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహరూపం మార్చడాన్ని వారు తప్పుపట్టారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి ఎడమ కాలు ముందు పెట్టారు. కానీ వాస్తవంగా విగ్రహాలకు కుడి కాలు ముందు పెట్టాలి. మార్పుతో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

భెల్‌కాలనీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యో తి): బీహెచ్ఈఎల్ గుర్తింపు కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్టు యూనియన్ అధ్యక్షుడు ఎంఎ.రెహమాన్ తెలిపారు. టౌన్‌షిప్‌లో ని కార్మిక సంఘ కార్యాలయంలో గురువారం వార్షిక సర్వసభ్య సమావేశం ఉంటుందని, కార్మికులు సభ్యులు పాల్గొనాలని కోరారు.



రాష్ట్ర అధ్యక్షుడితో కమిటీ సభ్యులు

## పీఆర్‌సీని ప్రకటించాలి : విశ్రాంత ఉద్యోగులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని ఏరోనాటికల్స్ కాలనీలో పార్కులో తెలంగాణ విశ్రాంతి ఉద్యోగులు అండ్ ఉపాధ్యాయులు కుత్బుల్లాపూర్ ట్రిటా కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌సీ కమిటీ నివేదికను ప్రకటించాలని, బీఆర్ కరువుభత్యం నాలుగింటిలో కనీసం రెండైనా ప్రకటించాలని కోరారు. అలాగే 398 వేతనంపై పని చేసిన వారికి ఇంక్రిమెంట్ మంజూరు, ఆస్పత్రుల్లో అన్ని చికిత్సలకు అనుమతి ఇవ్వాలని, నగదు రహిత చికిత్స వృద్ధులకు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రిటా అధ్యక్షులు మాణిక్యరెడ్డి, కుత్బుల్లాపూర్ గౌరవ అధ్యక్షులు బాలచందన్, అధ్యక్ష కార్యదర్శులు ఎల్లారెడ్డి, అంజయ్య, దశరథరెడ్డి, జగన్నాథం, సాయిబాబా రెడ్డిలు పాల్గొన్నారు.

# మా దారి అడ్డదారి.. ఎవరూ ఆపలేరు!

- త్రిబుల్ రైడింగ్‌ను అరికట్టాలి
- రాంగ్‌రూట్ డ్రైవింగ్ ప్రమాదం
- మైనర్లకు వాహనాలివ్వొద్దు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): అతివేగంగా వెళ్లడం, రాంగ్ రూట్ ప్రయాణాలు, త్రిబుల్ రైడింగ్‌లు చేయడం మీ ప్రాణాలకు ప్రమాదమని ట్రాఫిక్ పోలీసులు ఎంత చెప్పినా వాహనదారులు పట్టించుకోవడంలేదు.

పరిమితికి మించి ముగ్గురు, నలుగురు ద్విచక్ర వాహనాలపై వెళ్తున్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్‌ను మాత్రం మర్చిపోలేకపోతున్నారు. చింతల్ హ్యాపీ చిల్డ్రన్స్ హాస్పిటల్ నుంచి మున్సిపల్ కార్యాలయానికి రావాలంటే ఐడీఈపీఎల్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకోవాలి. అలా చేస్తే దూరమవుతుందనే ఉద్దేశంతో రాంగ్‌రూట్‌లో వెళ్తున్నారు. అదేవిధంగా షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తా నుంచి రంగా థియేటర్, సుచిత్రలోని జైన్ అపార్ట్‌మెంట్ నుంచి చాయ్ కేతిరి బొమ్మ, రాంరెడ్డినగర్ నుంచి రిట్జ్ టవర్స్ మీదుగా గణేష్‌నగర్ వైపు రాంగ్‌రూట్ ప్రయాణమే. చింతల్‌లోని మాంగల్య షాపింగ్ మాల్ నుంచి కేఎం పాండు విగ్రహం వైపు నిత్యం రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేస్తున్నారు.



హ్యాపీ చిల్డ్రన్స్ హాస్పిటల్ వద్ద

### చర్యలు తీసుకుంటాం..



పిల్లలకు వాహనాలను ఇవ్వడం వల్ల నిబంధనలు పాటించడంలేదని తెలుస్తోంది. పిల్లలకు వాహనాలిస్తే వారి ప్రాణాలకే ప్రమాదం. రాంగ్‌రూట్ ప్రయాణాలకు అడ్డుకట్ట వేస్తాం. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకుంటాం.

\- శ్రీనివాస్, ట్రాఫిక్ సీఐ, జీడిమెట్ల



సెల్‌ఫోన్ డ్రైవింగ్‌లో ఒకే వాహనంపై వెళ్తున్న ముగ్గురు యువకులు



చింతల్ మాంగల్య షాపింగ్‌మాల్ నుంచి రాంగ్‌రూట్‌లో వెళ్తున్న వాహనదారులు



కుత్బుల్లాపూర్ మున్సిపల్ ఆఫీస్‌కు రాంగ్‌రూట్‌లో వెళ్తున్న యువకుడు

# నాలాల పక్కనే నిర్మాణాలు



సాయిగణేష్‌నగర్ కాలనీలో నాలా బఫర్‌జోన్‌లో ఇంటి నిర్మాణం

- బఫర్‌జోన్‌లో ఇంటి నిర్మాణం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని సాయి గణేష్‌నగర్ కాలనీలోని అధికార పార్టీకి చెందిన ఓ నేత నాలా బఫర్‌జోన్‌లో ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. గతంలో ఈ నాలా బఫర్ జోన్‌లో మట్టిని పోస్తుంటే స్థానికులు, చుట్టు పక్కల కాలనీల నాయకులు అడ్డుకోవడంతో పనులు నిలిపివేశారు. ప్రభుత్వం మారడంతో ఇప్పుడు నాలాల పక్కన ఉన్న స్థలాలకు రక్షణ లేకుండాపోయిందని స్థానికులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

వర్షాకాలంలో ఈ నాలా ఉధృత్తంగా పొంగి, ఇళ్లలోకి నీళ్లువచ్చిన సంఘటనలూ విదితమే. ఇలా జరినప్పుడు అధికారులు నాలాలను ఆక్రమించిన ఇళ్లను తొలగించాలని హడావుడి చేస్తుంటారు. కానీ అధికార పార్టీకి చెందిన ఓ నేత ఏకంగా నాలా పైనే ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని, సంబంధిత సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు.

ఫిర్యాదు చేసినప్పుడే అధికారులు స్పందిస్తే, నిర్మాణం చేపట్టేవాడు కాదని, అధికారుల నిర్లక్ష్య ధోరణితోనే ఈవిధంగా జరుగుతోందని స్థానికులు పేర్కొన్నారు.

### చర్యలు చేపడతాం

కాలనీలోని నాలా ఆక్రమణ మా దృష్టికి రాలేదు. సిబ్బందితో పర్యవేక్షిస్తామని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడితే ఊరుకునేది లేదన్నారు. నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

\- సురేందర్‌రెడ్డి, ఏసీపీ, కుత్బుల్లాపూర్ సర్కిల్